MONSANTO
imagine™

## మానవ హక్కుల పాలసీ

(బోర్డు ద్వారా ఏప్రియల్ 19, 2006 న ఆమోదించబడినది)

### పరిచయం/ప్రస్తావన

మోన్‌శాంటో మానవ హక్కుల పరిరక్షణకు మరియు పురోభివృద్ధికి కట్టుబడి ఉన్నది. మా మానవ హక్కుల పాలసీ, అత్యంత విస్తృత గుర్తింపు పొందిన మానవ హక్కుల నిర్వచనం మరియు స్థానిక ప్రభుత్వాల బాధ్యతలు పొందుపరచబడి ఉన్న అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన, మరియు ప్రాథమిక సూత్రాలు మరియు పని ప్రదేశంలో హక్కులపై అంతర్జాతీయ కార్మిక సంస్థ యొక్క ప్రకటనలను మార్గదర్శకంగా తీసుకుని రూపొందించబడింది.

మోన్‌శాంటో మానవ హక్కుల పాలసీ యొక్క దృఢ ఆధారం మా ప్రతిజ్ఞ మరియు అందులో పొందుపరచబడి ఉన్న నైతిక విలువల ప్రణాళికలో ఉన్నది. ఈ పాలసీ, మా వ్యాపార ప్రవర్తనా నియమావళి; మోన్‌శాంటో ఫండ్; మా ఉత్పత్తి పర్యవేక్షక కార్యక్రమాలు; మా గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్; భద్రత మరియు ఆరోగ్య పాలసీలు మరియు పద్ధతులు; మరియు మా సమగ్ర రెగ్యులేటరీ కాంప్లెయెన్స్ కార్యక్రమాలతో కలిసి మరియు పరస్పర సహయోగంతో పనిచేస్తుంది. (ఈ కార్యక్రమాలు మరియు పాలసీల సమాచారం మోన్‌శాంటో వెబ్ సైట్ మరియు ఆన్-లైన్ మొన్‌శాంటో కంపెనీ ప్రతిజ్ఞ రిపోర్టులో లభ్యమవుతుంది). అంతే కాకుండా, ఈ పాలసీని రూపొందిచడంలో మోన్‌శాంటో వ్యవసాయ పరిశ్రమ విలక్షణ పరిస్థితులను, కాలానుకూల ఉత్పత్తితో సహా, పరిగణనలోకి తీసుకున్నది.

మేము మానవ హక్కులపరిరక్షణను సమర్థించే మరియు గౌరవించే నైతిక మరియు బాధ్యతాయుత విధానంలో వ్యాపారాన్ని నిర్వహిస్తాము. ఈ పాలసీకి అనుగుణంగా నైతిక ప్రమాణాలకు కట్టుబడి వ్యాపారం నిర్వహించాలని కోరుకునే భాగస్వాములను గుర్తించడానికి మరియు వారితో వ్యాపారం నిర్వహించడానికి మేము కృషి చేస్తాము. ఈ పాలసీలో వివరించిన గణనీయమైన అంశాలను మరియు ఆపేక్షలను నేరవేర్చడం పట్ల తమ నిబద్ధతను వారి ఉద్యోగులకు తెలియజేయవలసిందిగా మరియు వాటికి అనుగుణంగా తమ వ్యాపార నిర్వహణ చేయడానికి అవసరమైన చర్యలను తీసుకోవలసిందిగా మేము మా వ్యాపార భాగస్వాములను కోరుతాము. ఈ పాలసీలో వివరింపబడిన అంశాలను మరియు ఆపేక్షలను వారు అవగాహన చేసుకున్నట్లు మరియు పాటిస్తున్నట్లు ధ్రువపరచవలసిందిగా వ్యాపార భాగస్వాములను మోన్‌శాంటో కోరవచ్చు. తన వ్యాపార భాగస్వామి ఈ పాలసీలో ఆశించిన విధంగా తన కార్యకలాపాలాను నిర్వ ర్తిస్తున్నాని ధ్రువ పరచు కోవడానికి లేక మానిటర్ చేయడానికి సమాచారాన్ని కోరడం లేక మోన్‌శాంటో లేదా అది నియమించబడిన వారిచే తనఖీ చేయించడం లాంటి అవసరమని భావించిన చర్యలను మోన్‌శాంటో చేపట్టవచ్చు.

ఈ పాలసీని సుదృఢ పరచడానికి మరియు దీని నిరంతర వృద్ధి పట్ల మాకున్న నిబద్ధతను ముందుకు తీసుకు వెళ్ళడానికి కంపెనీ తన అమలు మరియు మానిటరింగ్ ప్రయత్నాలను నిర్వచించాలి. మానవ హక్కుల అభివృద్ధికి చేసే ప్రయత్నంలో మేము చర్చలలో పాల్గొనడం మరియు చురుకైన పాత్ర పోషించడాన్ని కొనసాగించాలి. ఈ పాలసీని ఉద్యోగులు, విక్రయదారులు మరియు సాధారణ ప్రజలందరికీ అందజేయాలి.

### బాల కార్మిక విధానం

అంతర్జాతీయ కార్మిక సంస్థ కన్వెన్షన్ 182, ఆర్టికల్ 3 (బాల శ్రామికత్వపు దారుణ రూపాలు) లో నిర్వచించిన బాల కార్మిక విధానపు ఎలాంటి దోపిడి రూపాన్నైనా మోన్‌శాంటో సహించదు. తదనుగుణంగా, మైనర్లను పనిలో వినియోగించడానికి సంబంధించి వర్తించే స్థానిక, రాష్ట మరియు దేశీయ చట్టాలను మేము పాటిస్తాము. చట్టబద్ధంగా మైనర్లను పనిలో పెట్టుకోవలసిన పరిస్థితులలో, అలాంటి ఉద్యోగం పిల్లల విద్యావకాశాలను అటంకపరచకుండా ఉండేలా మేము చర్య తీసుకుంటాము. భద్రత మరియు ఆరోగ్యానికి సంబంధించిన మా పాలసీలు మరియు పద్ధతులకు అనుగుణంగా పని ప్రదేశంలో భద్రతకు మరియు ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉన్న పరిస్థితులకు పిల్లలను గురిచేయము.

మానవ హక్కుల పాలసీ కొనసాగింపు

**నిర్బంధ కార్మిక విధానం**

ఒప్పందపు, బానిస విధానపు, వెట్టి చాకిరీ లేక ఇతర స్వచ్ఛంధం కాని నిర్బంధ కార్మిక విధానాన్ని మోన్‌శాంటో అమలు పరచదు. మోన్‌శాంటో ఏ రకమైన శారీరక శిక్ష నైనా తిరస్కరిస్తుంది.

**వేతనాలు**

మోన్‌శాంటో చట్టం ప్రకారం చెల్లించవలసిన లేదా అంతకంటే ఎక్కువ వేతనాలను చెల్లిస్తుంది. వేతన చట్టాలు లేని చోట, పరిశ్రమ యొక్క స్థానికి ప్రమాణాల ప్రకారం చెల్లిస్తుంది.

**పని గంటలు**

పని గంటల విషయంలో మోన్‌శాంటో వర్తించే స్థానిక, రాష్ట్ర మరియు దేశీయ చట్టాలను మరియు పరిశ్రమ పద్ధతులను పాటిస్తుంది.

**వేధింపు మరియు హింస**

చట్టప్రకారం రక్షణ కల్పించబడిన లక్షణాల ప్రకారం, మోన్‌శాంటో వేధింపు మరియు హింసలేని పని వాతావరణాన్ని కల్పించడానికి కట్టుబడి ఉన్నది. పని ప్రదేశంలో ఎలాంటి హింస లేదా హింసకు సంబంధించిన బెదిరింపులను మోన్‌శాంటో సహించదు.

**వివక్షత**

ఏ వ్యక్తి నైనా ఏ విధమైన పద్ధతి, పరిస్థితి లేక ఉద్యోగంలో విశేష అధికారాల విషయంలో జాతి, రంగు, మతం, స్త్రీపురుష భేదం, వయస్సు, జాతీయత, వికలాంగత, అనుభవ స్థాయి, లైంగిక ప్రవృత్తి లేక వర్తించే ఉద్యోగ చట్టాల ప్రకారం రక్షణ కల్పించబడిన మరే ఇతర లక్షణాన్ని బట్టి వివక్షత చూపడాన్ని మోన్‌శాంటో ఖండిస్తుంది మరియు నిషేధిస్తుంది.

**భద్రత**

సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని ప్రదేశం మరియు పర్యావణపరంగా తట్టుకోదగిన కార్యకలాపాలకు సంబంధించి మోన్‌శాంటో నిబద్ధతను మా గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్, భద్రత మరియు ఆరోగ్య పాలసీలు మరియు పద్ధతులలో ప్రత్యేకంగా వివరించడం జరిగింది.

**సంఘాలు ఏర్పరచడానికి గాని వాటిలో చేరడానికిగాని స్వేచ్ఛ**

ఉద్యోగుల హక్కులను మరియు వారు ఎన్నుకున్న సంఘాలలో చేరడానికి, స్వేచ్ఛగా సంఘాలు పెట్టుకోవడానికి మరియు కలిసికట్టుగా బేరసారాలు ఆడడానికి వారికి గల స్వాతంత్ర్యాన్ని మోన్‌శాంటో గుర్తిస్తుంది మరియు గౌరవిస్తుంది. సంఘాలు ఏర్పరచడానికి గాని వాటిలో చేరడానికి మరియు కలిసికట్టుగా బేరసారాలు ఆడడానికి గల హక్కులపై చట్ట ప్రకారం ఆంక్షలు గల పరిస్థితులలో, బహిరంగ సంప్రదింపులకు మరియు కార్మికులు మరియు యాజమాన్యం మధ్య నేరుగా చర్చలకు వీలు కల్పిస్తుంది. చట్టబద్ధమైన కార్మిక సంఘాలలో సభ్యత్వం కలిగివుండటం అనే కారణం చేత ఏ కార్మికుడినైనా పని నుండి తొలగించడం, వివక్షత, వేధింపు, బెదిరింపు లేదా ప్రతీకార చర్యకు గురి చేయడం ఉండదు.

**చట్టాలను పాటించడం**

కనీసంగా, కంపెనీ వ్యాపారం నిర్వ ర్తించే ప్రదేశాలలో మానవ హక్కులు మరియు కార్మికుల హక్కులకు సంబంధించి వర్తించే స్థానిక, రాష్ట్ర మరియు దేశీయ చట్టాలను మోన్‌శాంటో పాటిస్తుంది.